విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 160 | volume: :1, Issue:160 | బుధవారం 07 జనవరి 2026 | పేజీలు : 8 | వెల : 3.00


## సింగరేణి ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీ



**హైదరాబాద్:** శాసనసభలో సింగరేణి సంస్థకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటనలు చేశారు. సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది ఖాళీలను మార్చి నాటికి పూర్తిగా భర్తీ చేస్తామని వెల్లడించారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. గోదావరిఖని ప్రాంతంలో 75 రోజుల్లో క్యాత్ ల్యాబ్‌ను ప్రారంభిస్తామని భట్టి తెలిపారు. రామగుండంలో క్యాత్ ల్యాబ్ నిర్మాణాన్ని పీపీపీ విధానంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. కాంట్రాక్ట్ అవార్డు పూర్తయిందని, నిర్ణీత గడువులోనే సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. సింగరేణి ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని, 32 మంది డాక్టర్ల నియామకానికి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామని భట్టి వివరించారు. అదేవిధంగా 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోందన్నారు. విశ్రాంత ఉద్యోగులకు కూడా సింగరేణి ఆసుపత్రుల్లో ఔషధ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. సీపీఆర్ఎంఎస్ పథకం కింద విశ్రాంత ఉద్యోగులు రూ. 8 లక్షల వరకు వైద్య సాయం పొందే అవకాశం ఉందని భట్టి చెప్పారు. సింగరేణి పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాల కేటాయింపుపై బోర్డు స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కేంద్ర విధానాల కారణంగా కొన్ని బొగ్గు గనులు వేలానికి వెళ్లాయని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణికి కొన్ని గనులు దక్కేలా చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.


## రాష్ట్రపతి ముర్మును కలిసిన జమ్మూ కాశ్మీర్ విద్యార్థులు



**-పూంచ్‌కు చెందిన విద్యార్థులతో రాష్ట్రపతి భేటీ...**
**-జాతీయ ఐక్యతా పర్యటనలో భాగంగా రాష్ట్రపతి భవన్ సందర్శన...**
**-దేశ సమైక్యతకు బలమైన సందేశం...**

**న్యూఢిల్లీ:** జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతానికి చెందిన విద్యార్థుల బృందం రాష్ట్రపతి శ్రీద్రౌపది ముర్ములిను రాష్ట్రపతి భవన్‌లో కలిసింది. జాతీయ ఐక్యతా పర్యటనలో భాగంగా ఈ విద్యార్థులు న్యూఢిల్లీకి వచ్చి రాష్ట్రపతి భవన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి వారి అనుభవాలను తెలుసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతి, చరిత్ర, పాలనా వ్యవస్థలను తెలుసుకునేలా ఇలాంటి పర్యటనలు విద్యార్థులకు దోహదపడతాయని పేర్కొన్నారు. జాతీయ ఐక్యతా పర్యటనలు యువతలో దేశభక్తిని, సమైక్యత భావాన్ని మరింత బలపరుస్తాయని అభిప్రాయపడ్డారు. దేశ సమగ్రతను కాపాడడంలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి సూచించారు. రాష్ట్రపతి భవన్‌ను ప్రత్యక్షంగా దర్శించడం తమకు జీవితకాల జ్ఞాపకంగా మిగిలిపోతుందని పూంచ్‌కు చెందిన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటన తమలో దేశంపై మరింత గర్వం, బాధ్యతను పెంచిందని వారు పేర్కొన్నారు.

## యూపీ ఓటర్ల జాబితాలో భారీ మార్పులు



**లక్నో:** ఓటర్ల జాబితా శుద్ధి లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా ఉత్తరప్రదేశ్‌కు సంబంధించిన తాజా ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ ముసాయిదా ప్రకారం యూపీలో మొత్తం 2.89 కోట్ల ఓట్లను తొలగించినట్లు వెల్లడైంది. గతంలో 15.44 కోట్ల ఓటర్లు ఉండగా, తాజా జాబితాలో 12.56 కోట్ల మంది మాత్రమే ఉన్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. తొలగించిన ఓట్లలో 46 లక్షలు మరణించినవారికి చెందినవిగా గుర్తించారు. అలాగే 2.17 కోట్ల మంది ఓటర్లు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు తేలింది. అదనంగా 25.47 లక్షల మంది డూప్లికేట్ ఓట్లు కలిగి ఉన్నారని సర్ నివేదిక పేర్కొంది. మొత్తంగా దాదాపు 18.7 శాతం ఓట్లను జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు వివరించారు. ఇదే విధంగా గతంలో తమిళనాడులో 15 శాతం, గుజరాత్‌లో 14.5 శాతం ఓట్లను సర్ ద్వారా తొలగించినట్లు గుర్తుచేశారు. అయితే యూపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో, సర్ ప్రక్రియపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. దొంగ ఓట్ల తొలగింపు పేరుతో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల్లోనే ఎక్కువగా ఓట్లను తొలగిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్త హత్య



**నిజామాబాద్:** నిజామాబాద్‌లో భర్త హత్య కేసు సంచలన మలుపు తిరిగింది. ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే భార్య తన భర్తను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. మృతుడు పల్లటి రమేష్ పేరిట రూ. 2 కోట్లకు పైగా ఇన్సూరెన్స్ పాలసీలు ఉండటమే ఈ నేరానికి కారణమని పోలీసులు వెల్లడించారు. వివరాల ప్రకారం, భార్య సౌమ్యకు ప్రియుడు దిలీప్‌తో వివాహేతర సంబంధం ఉంది. ఈ సంబంధానికి అడ్డు తొలగించుకోవడంతో పాటు ఇన్సూరెన్స్ డబ్బులతో పారిపోవాలనే ఉద్దేశంతో ఇద్దరూ కలిసి పక్కా ప్లాన్ రూపొందించినట్లు దర్యాప్తులో బయటపడింది. భర్తకు నిద్రమాత్రలు ఇచ్చి గొంతు నులిమి హత్య చేసి, గుండెపోటుతో సహజ మరణం జరిగినట్లు చిత్రీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిప్రారంభంలో కుటుంబ సభ్యులు కూడా ఇది సహజ మరణమేనని భావించారు. అయితే మృతుడి తమ్ముడు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శవానికి రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఆ నివేదికలో హత్యకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు లభించడంతో కేసు కీలక మలుపు తిరిగింది. నిపోలీసుల లోతైన విచారణలో భార్య సౌమ్య, ప్రియుడు దిలీప్ ఇద్దరూ హత్య చేసినట్లు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం చేసిన ఈ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## కరూర్ తొక్కిసలాట కేసులో విజయ్‌కు సీబీఐ సమన్లు



**-ఈ నెల 12న విచారణకు హాజరు కావాలని నోటీసులు...**
**-ఢిల్లీలోని సీబీఐ హెడ్‌క్వార్టర్స్‌లో విచారణనిసుప్రీంకోర్టు ఆదేశాలతో కొనసాగుతున్న దర్యాప్తు...**

**చెన్నై:** కరూర్ తొక్కిసలాట కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్ కు కేంద్ర దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ఈ నెల 12న తమ ముందు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో సీబీఐ ఆదేశించింది. విజయ్‌ను దేశ రాజధాని ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో విచారించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కేసుకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన వాంగ్మూలం నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ పరిణామం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్ పట్టణంలో విజయ్ నిర్వహించిన ప్రచార ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 41 మంది మృతి చెందగా, మరో 110 మంది గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన భారత సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసింది. ఘటనకు కారణాలు, బాధ్యులను నిర్ధారించాలని స్పష్టం చేసింది. అదేవిధంగా సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల కమిటీని కూడా నియమించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పాటుఎంది. ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలనే ఉద్దేశంతో టీవీకే పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో, ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## కాశీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు



**మవూ:** ఇటీవల కాలంలో విమానాలు, రైళ్లు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో బాంబులు పెట్టామని బెదిరించే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో మరో బెదిరింపు మెయిల్ వెలుగులోకి వచ్చింది. కాశీ ఎక్స్‌ప్రెస్ రైలులో బాంబులు పెట్టామని గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్ ద్వారా బెదిరించారు. దీంతో భద్రతా యంత్రాంగం అప్రమత్తమైంది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు కాశీ ఎక్స్‌ప్రెస్ రైలును మవూ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. ప్రయాణికులను అప్రమత్తం చేసి రైలులో సమగ్ర తనిఖీలు చేపట్టారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. స్థానిక పోలీసులు, ఆర్పీఎఫ్, జీఆర్పీ బృందాలు రంగంలోకి దిగి బోగీలన్నింటినీ, సామాన్లను క్షుణ్ణంగా తనిఖీ చేశాయి. ప్లాట్‌ఫారమ్ పరిసరాల్లోనూ భద్రతను కట్టుదిట్టం చేశారు. కొంతసేపు రైల్వే స్టేషన్‌లో ఉద్రిక్తత నెలకొంది. తనిఖీల అనంతరం రైలులో ఎలాంటి బాంబులు లేవని అధికారులు నిర్ధారించారు. దీంతో ప్రయాణికులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, బెదిరింపు మెయిల్ పంపిన ఆకతాయిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇలాంటి తప్పుడు బెదిరింపులు ప్రజల్లో భయాందోళనలకు దారి తీస్తున్నాయని, కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# పాఠశాలకు వాలీబాల్ పోల్లు విరాళం..

**-విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం: సుధాకర్ రెడ్డి..**

**ఇల్లంతకుంట,జనవరి 06 (మన వార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన కట్ట సుధాకర్ రెడ్డి సోమవారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 8,000 విలువ గల ఒక జత వాలీబాల్ పోల్లను విరాళంగా అందించారు. ఈ పోల్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూస గోవర్ధన్ స్వీకరించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణిస్తేనే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని,అందుకే పాఠశాలల్లో క్రీడా వసతులు మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దూస గోవర్ధన్,పీడీ సాబిర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని,విద్యార్థుల క్రీడా ప్రోత్సాహానికి తోడ్పడిన సుధాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




# ఏబీవీపీ తెలంగాణ కీలక కమిటీలో రాజన్న సిరిసిల్లకు ప్రాతినిధ్యం..



**-రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మంద వంశీకృష్ణ నియామకం..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా,జనవరి 06 (మన వార్త ప్రతినిధి);** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ 44వ రాష్ట్ర మహాసభలు 3,4,5 తేదీలలో నిర్వహించగా,ఈ మహాసభల సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మంద వంశీకృష్ణను రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ నియమించారు. మంద వంశీకృష్ణ గతంలో ఇల్లంతకుంట మండల కన్వీనర్‌గా,సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యదర్శిగా పనిచేస్తూ విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారు. విద్యార్థుల హక్కులు,మౌలిక సదుపాయాల కోసం చురుకుగా పోరాటాలు చేయడం ద్వారా గుర్తింపు పొందారు. ఈ నియామకంపై పలువురు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను జాతీయ భావం వైపు నడిపిస్తూ,విద్యారంగ సమస్యలతో పాటు స్థానిక సమస్యలపై కూడా నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

# సాంప్రదాయ ఆహారంపై విద్యార్థులకు అవగాహన...




**-కందికట్కూర్ ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్...**

**ఇల్లంతకుంట,జనవరి 06 (మన వార్త ప్రతినిధి);** ఆధునిక సమాజంలో పిల్లలు ఫాస్ట్ ఫుడ్‌తో పాటు హానికరమైన ఆహారపు అలవాట్లకు అలవాటు పడుతూ వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్న నేపథ్యంలో,వారికి పోషక విలువలతో కూడిన సాంప్రదాయ ఆహారపు అలవాట్లను గుర్తుచేయాలనే ఉద్దేశంతో ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలోని ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు దాదాపు 70 రకాల సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. మన సంప్రదాయ ఆహారంలో ఉన్న పోషక విలువలు,ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతపల్లి వేణు రావు,గ్రామ సర్పంచ్ చింతపల్లి విజయమ్మ, ఉప సర్పంచ్ దొమ్మాటి అజయ్,గ్రామ వార్డ్ సభ్యులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# ముగ్గుల పోటీలకు జనని మహిళ సమైక్య ఎంపిక

**-నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలు...**

**ఎల్కతుర్తి జనవరి 06 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన జనని మహిళ సమైక్య గ్రూప్ సభ్యులు నియోజకవర్గస్థాయిలో జరగబోయే ముగ్గుల పోటీలకు ఎంపిక గా నిలిచింది. గత కొన్ని సంవత్సరాలుగా మహిళా సమైక్య కార్యక్రమాల్లో ఈ గ్రూప్ సభ్యులు తమ ప్రతిభను మరోసారి చాటుకునే అవకాశాన్ని దక్కించుకున్నారు.నిమండలస్థాయిలో వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో జనని మహిళ సమైక్య గ్రూప్ సభ్యులు సంప్రదాయ విలువలు ప్రతిబింబించే ఆకర్షణీయ ముగ్గులు వేసి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా తెలుగు సంస్కృతి వ్యవసాయము మహిళా సాధికారత, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.నిఅలాగే మహిళల ఐక్యత క్రమశిక్షణ సమన్వయంతో కూడిన పని తీరు ఈ గ్రూప్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ఈ గ్రూప్‌ను నియోజకవర్గ స్థాయి పోటీలకు సిఫారసు చేశారు.నిఈ సందర్భంగా జనని మహిళ వివో మహమ్మద్ అమీనా మాట్లాడుతూ మకు వచ్చిన ఈ అవకాశం మహిళల ప్రతిభకు గుర్తింపుగా భావిస్తూ నియోజకవర్గ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్ రావు ఎంపీడీవో విజయ్ కుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకేనే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ ఇంగే హేమలత, బుసారి లావణ్య నాంపల్లి శైలజ,రాణి మహిళా సంఘాల ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు



**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి– 06** అధునాతన పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో ఇండ్ల, స్థలాల కచ్చితమైన కొలతల వివరాలు అందుబాటులోకి వస్తాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. సర్వే అండ్ సెటిల్మెంట్ శాఖ హైదరాబాద్ నుంచి కేటాయించిన మూడు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలు జిల్లాకు చేరుకోగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఇద్దరు డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్లు వెంకటాచారి, వెంకటరత్నం, ఐదుగురు సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లకు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలపై కంపెనీ బాధ్యుడు మూర్తి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాం రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్ పై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం




**-లింగాల కమల్ రాజు...**

**మదిర,జనవరి6( మన వార్త):** మడుపల్లి డంపింగ్ యార్డ్ ను మరియు మధిర పట్టణంలో చెత్త వేస్తున్న ప్రస్తుత డంపింగ్ యర్డును ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పరిశీలించారు.ని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించినటువంటి డంపింగ్ యార్డ్ ని పట్టించుకోకుండా గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తే,ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నిర్లక్ష్యం చేయడం అలవాటైందని ప్రజలకు అందుబాటులో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఉపయోగించకుండా మధిర పట్టణానికి అనుకోని వైరా ఎటి వద్ద చెత్తను డంపింగ్ చేయటం వలన, కోళ్ల షాపుల వారు ఆ వ్యర్థలను వేయటం వలన, ఆ చెత్తను కాల్చటం వలన మధిర పట్టణములో పొగ వ్యాపించి సమీప ప్రజలు దుర్వాసనతో వ్యాధులతో బాధపడుతున్నారని ఆరోపించినారు.ని సేకరించిన చెత్తను అనేకరకాలుగా ఉపయోగించుటకు మిషనరీ ఉన్న వాటిని ఉపయోగించడం లేదు వర్మీ కంపోస్ట్ చేయు అవకాశాలు ఉన్న కూడా ఉపయోగించకుండావాటిని పక్కన పడేసారని అన్నారు. కావున విజ్ఞులైన మధిర పట్టణ ప్రజలు వీటి గురించి ఆలోచించాలని గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడాను గమనించాలని కోరారు.నిమధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు మదిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వైవి అప్పారావు, బి ఆర్ ఎస్ నాయకులు భువనగిరి నారాయణరావు ఆళ్ల నాగబాబు, తాండ్ర తిరుమలరావు, గూగులోతు కృష్ణ నాయక్ పరిస శ్రీనివాసరావు వేల్పుల శివ, చీది రాల రాంబాబు, నాగులవంచ రామారావు,అబ్దుల్ ఖురేషి, నీలం రమేష్ వేముల శ్రీను, వేల్పుల శ్రీను షేక్ జాన్ సైదా, లంకెమల్ల నాగేశ్వరరావు, బజ్జీల శ్రీను, ఆరుద్ర కొండలరావు తదితరులు పరిశీలించినారు

# సమాజ శ్రేయస్సే వనవాసీ లక్ష్యంఎన్ఆర్ఐ దంపతుల సేవాభావం ప్రశంసనీయం బివిఎస్ఎల్ నరసింహారావు

**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, జనవరి 6. ( మన వార్త ప్రతినిధి).** సమాజ శ్రేయస్సే వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రధాన లక్ష్యమని వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయం గౌరవ సలహాదారు బి.వి.ఎస్.ఎల్. నరసింహారావు తెలిపారు. చర్ల అటవీ రేంజ్ కార్యాలయంలో సెక్షన్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఇందుర్తి రాజేష్ సోదరుడు, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉన్న ఇందుర్తి రాహుల్–సుధారాణి దంపతులు విద్యార్థి నిలయానికి గ్రైండర్, గోడ గడియారాలు అందజేయడంతో పాటు విద్యార్థులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రధాన అతిథిగా మాట్లాడిన నరసింహారావు గారు, “దేశ వ్యాప్తంగా అనేక వసతిగృహాలు ఉన్నా, వనవాసీ ఆధ్వర్యంలోని నిలయాలు విలువలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులను ఆదర్శప్రాయులుగా తీర్చిదిద్దుతున్నాయి” అని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంస్థ ఆధ్వర్యంలో 254 విద్యార్థి నిలయాలు విజయవంతంగా నడుస్తున్నట్లు తెలిపారు. సంస్థ ప్రభుత్వ సహకారంలేకుండా దాతల సహకారంతో నడుస్తోందని వివరించారు. “దాతల ప్రసాదించిన ప్రతి సహాయం విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తోంది” అని అన్నారు. విదేశాల్లో స్థిరపడినా స్వదేశం పట్ల మమకారంతో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న రాహుల్–సుధారాణి దంపతులు అభినందనీయులని ప్రశంసించారు. ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న సంస్థ విద్యార్థుల అభ్యున్నతికి చేయూతనివ్వడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి రవికుమార్, బీట్ ఆఫీసర్లు లక్ష్మణప్రసాద్, భూక్యా లాలూ, బేస్‌క్యాంప్ ఉద్యోగి కొడిపె సతీశ్, వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, నిలయ కమిటీ ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, సహకోశాధికారి వేములపల్లి ప్రవీణ్‌బాబు, ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ జాబితాలో అభ్యంతరాలపై తెలియజేయాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి – 06** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో విడుదల చేసిన ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 9వ తేదీ సాయంత్రం 05.00 గంటల లోగా తెలియజేయాలని చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఇటీవల విడుదల చేసిన ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గత నెల డిసెంబర్ 30వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఓటర్ జాబితాను సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో డౌన్ లోడ్ చేసారని, దానిని గత నెల 31వ తేదీన వార్డుల వారీగా సిద్ధం చేశారని, జనవరి 01వ తేదీన రెండు మున్సిపల్ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై జాబితా అందుబాటులో పెట్టామని వెల్లడించారు. రాజకీయ పార్టీలతో జిల్లాలోని రెండు మున్సిపల్ కార్యాలయాల్లో ఈ నెల 05 వ తేదీన మీటింగ్ పెట్టామని వివరించారు. సిరిసిల్లలో మొత్తం 39 వార్డులు ఉన్నాయని, 39,942 మంది పురుష ఓటర్లు, 42,011 మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, వేములవాడలో మొత్తం 28 వార్డులు 19,580 మంది పురుష ఓటర్లు, 21,279 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 18 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 1,22,836 మంది ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ల్లో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 05.00 గంటల లోగా తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలను ఆయా మున్సిపల్ కమిషనర్లు సీల్డ్ కవర్లో ఈఆర్ఓలకు పంపించాలని ఆదేశించారు. ఈ నెల 10 వ తేదీన తుది ఓటర్ జాబితా విడుదల చేస్తామని ఆమె వెల్లడించారు. పలు పార్టీల ప్రతినిధులు డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి ఓటర్ల తొలగింపు, వార్డులో సీరియల్ నంబర్ వారిగా ఓటర్ జాబితా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సూర దేవరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి, బీఆర్ఎస్ ప్రతినిధి జిందం చక్రపాణి, బీఎస్పీ ప్రతినిధి ఏ రమేష్, టీడీపీ ప్రతినిధి తీగల శేఖర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, డీ టీ సీ పీ ఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి



**-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి – 6** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి వైద్యారోగ్య శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అన్ని వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీ.హెచ్.సీ)ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణలో పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఏ.ఎన్.ఎం. లతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణీల ఆరోగ్య విషయాలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీని ద్వారా ముందు గానే వ్యాధి లక్షణాలను గుర్తించి, అవసరమైన చికిత్స అందించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. రిజిస్టర్ లు అన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణం, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని వైద్యాధికారికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**- నెల రోజుల్లో 280 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి...**
**- ప్రతి ఎంపీడీఓ రోజూ 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలి...**
**- లబ్దిదారులతో సమావేశం కావాలి...**
**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో సమావేశం...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి 06** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.నినిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశమయ్యారు.నినిముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు.



జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,408 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,571 ముగ్గు పోశామని, 4,544 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 3,193 ఇండ్లు గోడల లెవెల్ లో, 2,370 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి ఎంపీడీఓ ప్రతి రోజూ 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం కావాలని సూచించారు. తాను ఏదో ఒక మండలంలో ఆకస్మిక తనిఖీ చేస్తానని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు, ఫోన్ నంబర్లు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లబ్దిదారుల నుంచి ఇంటి నిర్మాణ పనుల అడ్వాన్స్ తీసుకొని వెళ్ళిపోయిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు వినియోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని, సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లపై వచ్చిన దరఖాస్తులను ఆయా ఎంపీడీఓలు పరిష్కరించాలని ఆదేశించారు.నినిఅధికారులకు అభినందననినిబోయినపల్లి మండలంలో 23 ఇందిరమ్మ ఇండ్లు, తంగళ్ళపల్లి మండలంలో 14 పూర్తి చేసిన ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులను అభినందించారు. మిగితా మండలాల వారు ప్రణాళిక ప్రకారం ఇండ్లను పూర్తి చేయించాలని సూచించారు. పూర్తి అయిన ఇండ్లను గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. రానున్న నెల రోజుల్లో జిల్లాలో మొత్తం 280 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్, మండల ప్రత్యేక అధికారులు గీత, అఫ్జల్ బేగం, లక్ష్మీరాజం, రవీందర్ రెడ్డి, హనుమంతు, షరీఫుద్దిన్, రామకృష్ణ, క్రాంతి, నజీర్ అహ్మద్, ఎంపీడీఓలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గంగవ్వ ఆధ్వర్యంలో చీరల పంపిణీ





**కొడిమ్యాల, జనవరి 06 మన వార్త** కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ సామంతుల గంగవ్వ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం సామంతుల గంగవ్వ ఉపసర్పంచ్ గుండు రాజులకు మహిళ సంఘం సభ్యులు సన్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగవ్వ -అంజయ్య మాట్లాడుతూ,మహిళల అభ్యున్నతికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటు పాట్లకు తావులేకుండా ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి అర్వి శరత్ చంద్ర,ఉపసర్పంచ్ గుండు రాజు,కుల సంఘాల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**చిన్న శంకరంపేట జనవరి 6 ( మన వార్త ప్రతినిధి)**మాజీ డిప్యూటీ స్పీకర్ బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు చిన్న శంకరంపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 సంవత్సరాలలో మెదక్ నియోజకవర్గాన్ని చిన్న శంకరంపేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన మహా గొప్ప వ్యక్తి పద్మ దేవేందర్ రెడ్డి అని ఇలాంటి జన్మదిన వేడుకలు ఆమె మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల తర్వాత మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని పద్మాదేవేందర్ రెడ్డి ఉన్నత పదవులు అధిరోహించి నియోజకవర్గం, మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ సేవా కార్యక్రమాలు మరింత ముందుకు సాగే విధంగా ఆ భగవంతుడు సహకరించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ప్రభుత్వం రాగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, మాజీ మంత్రి హరీష్ రావుల సహకారంతో తెలంగాణ తొలి మహిళా డిప్యూటీ స్పీకర్ గా పదవిలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచిన ఘనత పద్మ దేవేందర్ రెడ్డి కే దక్కిందని వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# మృతుల కుటుంబాలను పరామర్శించిన

## బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు

**బెజ్జంకి, జనవరి 6( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో కల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీ హర్షిత తండ్రి తిరుపతి రెడ్డి చింతకింది ఐశ్వర్య సవనపల్లి నారాయణ మైల భూమయ్య కుటుంబాన్ని బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి మనోధైర్యంగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పర్ష సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర రవి, నర్సయ్య,ప్రభాకర్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## చైనీస్ మాంజాపై భద్రాచలం పోలీసుల ఉక్కుపాదం విక్రయించినా, నిల్వ ఉంచినా క్రిమినల్ కేసులు ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరిక




**- చైనీస్ మాంజా నిల్వ, విక్రయం చేస్తే క్రిమినల్ కేసులు...**
**- పక్షులు, ప్రజల ప్రాణాలకు ముప్పు చైనీస్ మాంజా పోలీసులు హెచ్చరిక...**
**-సంక్రాంతికి ముందే చైనీస్ మాంజాపై కఠిన నిఘా ఏర్పాటు...**

**భద్రాచలం, జనవరి 6: ( మన వార్త ప్రతినిధి ).** సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో నిషేధిత 'చైనీస్ మాంజా' విక్రయాలు, నిల్వ, వినియోగంపై కఠిన చర్యలు తప్పవని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రమాదకర మాంజా పక్షులకు, వాహనదారులకు, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తోందని తెలిపారు. చైనీస్ మాంజాలో గాజు పెంకులు, సింథటిక్ పదార్థాలు, మెటాలిక్ కణాలు ఉండటం వల్ల దాంతో పిల్లలు గాయపడటం, ద్విచక్ర వాహనదారుల మెడలకు ప్రమాదం ఏర్పడటం వంటి ఘటనలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కారణంగా పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం ప్రభుత్వం దాని తయారీ, విక్రయం, నిల్వ, వినియోగంపై పూర్తి నిషేధం విధించిందని గుర్తుచేశారు. ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పేర్కొన్నదేమనగా, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. చిన్న కిరాణా దుకాణాలు, గాలిపటాల విక్రయ కేంద్రాలు, గోదాములపై సీసీఎస్ మరియు స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నారని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల నుండి అక్రమ రవాణా జరిపే ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు, పార్సిల్ సర్వీసులపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చైనీస్ మాంజా వాడకాన్ని నిరోధించాలని విజ్ఞప్తి చేస్తూ, ఇది విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కారణంగా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నివాసులు తమ పరిసరాల్లో ఎవరు ఈ నిషేధిత మాంజా విక్రయించినా లేదా నిల్వ చేసినా సమాచారం వెంటనే డయల్ 100కు లేదా ఏఎస్పీ కార్యాలయానికి (ఫోన్: 8712682104) తెలియజేయాలని ఆయన కోరారు.

# పార్టీలకు అతీతంగా సర్పంచుల సమస్యలను పరిష్కరిస్తా...



**-జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి...**

**చిన్న శంకరంపేట జనవరి 6 ( మన వార్త ప్రతినిధి)** గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తేనే మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని గతంలో రఘునందన్ రావు పై సైతం డైరెక్టర్ గా గెలవడం జరిగిందని, వైయస్ రాజశేఖర్ రెడ్డి కేసీఆర్, హరీష్ రావు, లాగా ఓటమెరుగని వ్యక్తుల లాగా ఉ ంటామని జిల్లా సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి అన్నారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక అతిథి గృహం ఆవరణలో జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి సన్మాన కార్యక్రమాన్ని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మోహన్ నాయక్ తో పాటు పలువురు సర్పంచులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా అన్ని గ్రామాలకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని వారు తెలిపారు, పార్టీలకు రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎలాంటి సమస్య ఉన్న సర్పంచ్ల ఫోరం దృష్టికి తీసుకుపోయి సర్పంచ్ యొక్క సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు, గ్రామాలలో సర్పంచ్లకు ఏవైనా సమస్యలు వస్తే మండల సర్పంచ్ల ఫోరం జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉండాలని వారు కోరారు, అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువా మెమెంటోల్లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మోహన్ నాయక్ ప్రధాన కార్యదర్శి నాయిని ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు రాణి గణేష్, అశోక్ నాయక్, సంతోష నవీన్ కుమార్, సునీత యాదగిరి, సబితా రవీందర్ గౌడ్, విట్టల్ నాయక్, మంజుల స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పార్లమెంట్ సమావేశలు

**-కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేరూరు ఆశ్రమ పాఠశాలలో మాక్ పార్లమెంట్ సమావేశం...**

**వాజేడు జనవరి 6 మనవార్త** పేరూరు ఆశ్రమ పాఠశాలలో కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడంలో ఎంతో దోహదపడింది.ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రధానాంశాలు విద్యార్థులు ప్రదర్శించిన విధి, విధానాలు లోకసభ నిర్వహణ అసలైన లోకసభలో చర్చలు ఎలా జరుగుతాయి,స్పీకర్ పాత్ర ఏమిటి అనే అంశాలను విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు.కేంద్ర మంత్రుల ప్రసంగాలు విద్యార్థులు ప్రధానమంత్రి,కేంద్ర మంత్రులు,ప్రతిపక్ష నేతల పాత్రలు పోషించారు.దేశ సమస్యలపై మంత్రులు ఎలా సమాధానం ఇస్తారు,బిల్లులను ఎలా ప్రవేశపెడతారు,అనే అంశాలను నేర్చుకున్నారు.ప్రశ్నోత్తరాల సమయం సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత మంత్రులు ఇచ్చే వివరణలు,సభా మర్యాదలు పాటించడం వంటి విధివిధానాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమం వలన నినాయకత్వ లక్షణాలు విద్యార్థుల్లో భయం పోయి, సభలో మాట్లాడే ధైర్యం,నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.రాజ్యాంగ అవగాహన దేశ పరిపాలన ఎలా సాగుతుంది. చట్టాలు ఎలా తయారవుతాయి. అనే విషయాలపై ప్రాథమిక అవగాహన కలుగుతుంది.వాక్చాతుర్యం ఎదుటివారి వాదనను గౌరవిస్తూనే, తమ గళాన్ని ఎలా వినిపించాలో విద్యార్థులు నేర్చుకున్నారు.ఈ సమావేశాన్ని ముఖ్య అతిథి పేరూరు సర్పంచ్ గొడ్డే.సరోజినీ మాట్లాడుతూ మాట్లాడుతూ కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చైతన్యం నింపడం అభినందనీయం అన్నారు. అలాగే పిల్లలు క్రమశిక్షణతో ఉండాలి,మంచి చదువులు చదువుకొని ఉన్న స్థాయికి ఎదగాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థూరాజు ఆదేశాల మేరకు పేరూరు ఆశ్రమ పాఠశాల లో పిల్లలు మాక్ పార్లమెంట్ ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది.హక్కులు జీవితంలో ధైర్యంగా ఉండాలని ఇష్టంగా చదవాలని మంచి ఆలోచన కలిగి ఉండాలనీ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా . గోడ్డే సరోజిని సర్పంచ్ ,శరత్, ఉపాధ్యాయులు,కాపేడ్ సంస్థ కోఆర్డినేటర్స్ గోంది హనుమంత్ ,కామేష్. యానిమేటర్స్ నరేష్, ఇందిర ,ఉష, పద్మ ,భాస్కర్ ,రమాదేవి ,స్వరూప, సుజల, ప్రసాద్,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## మృతుడు కోర్ర బిచ్చ నాయక్ కుటుంబానికిఅండగా5000ఆర్థిక సాయం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దశరథ్ నాయక్



**కల్వకుర్తి. జనవరి06.మన వార్త ప్రతినిధి .** కడ్తాల్ మండల కేంద్రంలోని పెద్ద వేములోని బావి తండా లో మూడు రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన కోర్ర బిచ్చ నాయక్.ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ శ్వేతా భూనాథ్ ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ వెంటనే మృతుని మరణాన్ని చింతిస్తూ కోర్ర బిచ్చ నాయక్ కుటుంబ సభ్యులను పరమర్శించు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ వారికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణమే 5000 వేల రూపాయలను తమ వంతు సహాయంగా కుటుంబ సభ్యులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపీనాయక్ మాజీ సర్పంచ్ శ్వేతబునాద్ మాజీ ఉపసర్పంచ్ ఘస్య నాయక్ నాయకులు రాములు శీను శంకర్ సక్రు మోహన్ పుల్యా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## “ఆపరేషన్ స్మైల్”లో బాల కార్మికుడి రక్షణ– మెకానిక్ షాప్ యజమానిపై కేసు



**భద్రాద్రి కొత్తగూడెం, చంద్రుగొండ. జనవరి 06. (మన వార్త ప్రతినిధి ).** కొత్తగూడెం సబ్ డివిజన్ నందు కొనసాగుతున్న “ఆపరేషన్ స్మైల్” కార్యక్రమం కింద అధికారులు మంగళవారం చంద్రుగొండలోనిబాల కార్మికుడిని రిస్క్యూ చేయుటకు జరిగినది. వివరాల ప్రకారం, స్థానికంగా ఉన్న ఒక బైక్ మెకానిక్ షాప్‌లో మైనర్ బాలుడు పని చేస్తుండగా, చైల్డ్ వెల్ఫేర్, పోలీసు శాఖ, కార్మిక శాఖ అధికారులు సంయుక్తంగా కార్యక్రమము నిర్వహించారు. చదువును మానేసి పనిలో చేరిన ఆ బాలుణ్ణి అధికారులు రిస్క్యూ చేసి, తల్లిదండ్రుల సంరక్షణకు అప్పగించారు. సంబంధిత మెకానిక్ షాప్ యజమానిపై జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. “ఆపరేషన్ స్మైల్” లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బాలల రక్షణ లక్ష్యంగా తీసుకొని చర్యలు కొనసాగుతున్నాయని, తల్లిదండ్రులు మరియు వ్యాపార యజమానులు బాల కార్మికత్వాన్ని ప్రోత్సహించకూడదని హెచ్చరించారు.ని షాపు యజమానులకు మరియు నితల్లిదండ్రులకు బాలల హక్కులు మరియు రక్షణ చట్టాలపై బాలల సంరక్షణ విభాగం నుండి లత అవగాహన కల్పించుట జరిగినది. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ. విజయ, కార్మిక శాఖ అధికారి షఫీద్దీన్, బాలల సంరక్షణ శాఖ సిబ్బంది లత, మరియు లలిత పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**–మల్లు భట్టి విక్రమార్కసిఫార్సుతో మంజూరు అయిన కళ్యాణం లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు..**

**మధిర జనవరి6( మన వార్త):** మధిర పట్టణంలో మల్లు భట్టి విక్రమార్క గారి క్యాంప్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో



మంజూరైన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను మధిర మండలం పట్టణానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.నిఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా,మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, డివిజన్ కమిటీ అధ్యక్షులు షేక్ జహంగీర్ ,మాగం ప్రసాద్, బండారు నరసింహారావు, బొల్లెద్దు రాజేంద్ర, కోరంపల్లి చంటి, షేక్ గౌసుద్దీన్, మైలవరపు చక్రి, మోదుగు బాబు, నాగబోయిన రామారావు, ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో స్కూల్ బస్సుల తనిఖీ...



**భద్రాచలం, జనవరి 6: ( మన వార్త ప్రతినిధి ).** స్థానిక శ్రీ చైతన్య స్కూల్ పరిసరాల్లో మంగళవారం స్కూల్ బస్సులకు సంబంధించిన తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీలను ఏ.ఎస్. పి. విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కూల్ బస్సుల పత్రాలను పరిశీలించడం, డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులను తనిఖీ చేయడం, వాహనాల స్థితిని పరిశీలించడం జరిగాయి. తదుపరి విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, కళాశాల సిబ్బంది, బస్సు డ్రైవర్లు మరియు బస్సు ఓనర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన



**భద్రాచలం, జనవరి 6: ( మన వార్త ప్రతినిధి ).** భద్రాచలం జూనియర్ కాలేజ్, హై స్కూల్ నందు ఈరోజు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాధ్యతాయుతంగా రహదారి నియమాలు పాటించాల్సిన అవసరాన్ని అధికారులచే విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఫారుక్, రాజశేఖర్ రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ నేతృత్వంలో అభివృద్ధి పనులు



**వేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 6 మన వార్త:** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 2024లో ఎంపీగా ఎన్నికైన నాటి నుంచి ఎంపీ ఈటెల రాజేందర్ నాయకత్వంలో అనేక కీలక అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని బీజేపీ అల్వాల్ సర్కిల్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.నిప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్న అభివృద్ధి పనులను పక్కనపెట్టి, ఇతర పార్టీల ప్రతినిధులు ముఖ్యంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కౌన్సిల్ సమావేశాల్లో “మేమే చేశాం” అంటూ అవాస్తవ ప్రచారం చేయడం సిగ్గుచేటని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.నిమేడ్చల్ నుంచి మల్కాజ్గిరి వరకు, సనత్‌నగర్ నుంచి సఫిల్ గూడ వరకు ఉన్న రెండు ప్రధాన రైల్వే గేట్ల సమస్యల పరిష్కారానికి ఎంపీ ఈటెల రాజేందర్ రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని రైల్వే మేనేజర్లతో సమావేశాలు నిర్వహించి పనులు ప్రారంభించారని తెలిపారు. ఎన్నేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు తీసుకున్న ఈ చర్యలు ఇప్పటికే ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే గతంలో ఎంపీ ఈటెల రాజేందర్ చొరవతో ప్రారంభమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులను ఇప్పుడు ఇతరులు తమవిగా చెప్పుకోవడం ప్రజలను మభ్యపెట్టడమేనని బీజేపీ నాయకులు ఆరోపించారు.నిఅల్వాల్ డివిజన్ 133 పరిధిలోని కొకూర్ బర్షపేట్, మచ్చ బొల్లారం ప్రాంతంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎంపీ ఈటెల రాజేందర్ హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాసి, కొత్త వాటర్ పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. ఈ పనులకు సుమారు 7.50 లక్షల వ్యయం అవుతుందని వెల్లడించారు.నిఅదేవిధంగా ఎంపీ లాడ్స్ నిధుల కింద అల్వాల్ ప్రాంతంలో 42 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు మరియు పార్కు అభివృద్ధి పనులకు పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ పనులు పూర్తయితే ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.నిప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఎంపీ ఈటెల రాజేందర్ నిరంతరం పనిచేస్తున్నారని, అవాస్తవ ప్రచారాలను ప్రజలు విశ్వసించరాదని బీజేపీ అల్వాల్ సర్కిల్ నాయకులు చింతల మాణిక్ రెడ్డి,మల్లికార్జున్ గౌడ్ మల్కాజ్గిరి అసెంబ్లీ కో కన్వీనర్,అజయ్ రెడ్డి 133 డివిజన్ అధ్యక్షుడు,కార్తీక్ గౌడ్ 134 డివిజన్ అధ్యక్షులు,శ్రీధర్ రెడ్డి 135 డివిజన్ అధ్యక్షులు, అజిత్ సాయి, గోపి,ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## బయోచార్‌పై రైతులకు ఉచిత శిక్షణ



**కొత్తగూడెం. జనవరి 06. ( మన వార్త ప్రతినిధి ).** బయోచార్‌పై రైతులకు ఉచిత శిక్షణ జిల్లా రైతులకు ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం వినూత్న ప్రయత్నం చేపట్టింది. మహారాష్ట్రకు చెందిన బయోచార్ నిపుణులు పరశురాం కైలాస్ అఖరే ఆధ్వర్యంలో ఉచిత బయోచార్ శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించబడుతోంది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ.ఏ.ఎస్. వివరాల ప్రకారం, ఈ శిక్షణలో బయోచార్ తయారీ విధానం, నేల సారాన్ని పెంపొందించడంలో దాని పాత్ర, రసాయన ఎరువుల వినియోగం తగ్గించడం, పర్యావరణ పరిరక్షణలో దాని ఉపయోగం వంటి అంశాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించనున్నారు. మంగళవారం కార్యక్రమం హెచ్టీసీ, గరిమెళ్ళపాడు లో విజయవంతంగా నిర్వహించగా, రెండో రోజు బుధవారం 07.01.2026 ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అగ్రికల్చర్ కాలేజ్, అశ్వరావుపేటలో జరుగనుంది. బయోచార్ ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి పంట దిగుబడులు పెరగడమే కాకుండా పర్యావరణానికి కూడా ఇది మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకొని పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. శిక్షణ వివరాల కోసం సంప్రదించవచ్చును:నిరాజు 92814 79565 (డి.ఆర్.డి.ఓ కార్యాలయం) డా. నాగ అంజలి 94927 31222, అగ్రికల్చర్ కాలేజ్, అశ్వరావుపేట

## చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించాలి...



**–సర్పంచ్ చిలుక నాగరాజు...**

**చిన్నశంకరంపేట, జనవరి 6 ( మన వార్త ప్రతినిధి)** చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు అందించాలని తల్లులకు సూచించారు. మంగళవారం చిన్న శంకరంపేట మండలంలోని సూరారం, సూరారం తాండ గ్రామాలకు సంబంధించిన అంగన్వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ బాలింతలు చిన్నారులకు ముర్రు పాలు తాగించాలని. పోషకహార పదార్థాలపై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, అవగాహన కల్పించారు. సర్పంచ్ నాగరాజా ఆధ్వర్యంలో అంగన్వాడి పర్యవేక్షణ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు తో పాటు పాలకవర్గ సభ్యులను విశాల్ వాళ్ళతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడి టీచర్లు దీవెన, స్వప్న,అనిత, తో పాటు బాలింతలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్త కు యూనిఫామ్ పంపిణి...



**–డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్...**

**మధిర జనవరి 6( మన వార్త)** మధిర మండల పీహెచ్ సీ దెందుకూరు వైద్య అధికారి డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆదేశాలు మేరకు తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా అందించబడిన ఆశా కార్యకర్తలు యొక్క విధి నిర్వహణ లో ధరించే వైట్ &బ్లూ కలర్ యూనిఫామ్ ఈ రోజు పీహెచ్ సీ ఆశ డే నిర్వహించి కార్యకర్తలు కు ఒక్కొక్కరికి రెండు శారీ లు వైద్య సిబ్బంది చేతులు మీద గా పంపిణి చేసినారు.ఈసందర్భంగా డాక్టర్ పృథ్వి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ ప్రజా ఆరోగ్య శాఖ ద్వారా అందించే సంపూర్ణ సేవలు గురించి రివ్వు నిర్వహించి విధి నిర్వహణ లో ప్రతి ఆరోగ్య సిబ్బంది సమగ్ర ఆరోగ్య సేవలు టార్గెట్ అచీవ్మెంట్ పూర్తి చెయ్యాలి అని వివరించి నారు ఈ కార్యక్రమం లో రెండవా డాక్టర్ చెరుకూరి దివ్య శృతి. ఆరోగ్య విస్థిరణ అదికారి యస్ గోవింద్. హెల్త్ సూపర్ విజేర్స్ సుబ్బలక్ష్మి. సరోజినీ దేవి, కొండ య్య మరియు ఏఎన్ఎం లు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారుని వివిధ గ్రామాల ఆరోగ్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం గర్వించదగ్గ ప్రతిభ: ‘మిస్ టీన్ తెలంగాణ’ ప్రీతి యాదవ్‌కు ఘన సన్మానం




**భద్రాచలం, జనవరి 6: (మన వార్త ప్రతినిధి ).** భద్రాచలం పుణ్యక్షేత్రం ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో మరింత ఎత్తుకు తీసుకెళ్లిన స్థానిక యువతి ప్రీతి యాదవ్‌కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సౌందర్య స్పర్ధల్లో ‘మిస్ టీన్ తెలంగాణ’ కిరీటాన్ని కైవసం చేసుకుని భద్రాద్రి జిల్లా పేరు ప్రతిష్ఠలను వెలుగులోనికి తెచ్చిన ప్రీతి యాదవ్‌ను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రీతి యాదవ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. స్మారక చిహ్నాన్ని అందజేస్తూ ఆమె విజయంపై హర్షం వ్యక్తం చేశారు. తదుపరి అల్లాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన భద్రాచలం నుండి రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలవడం ప్రీతి యాదవ్ అసాధారణ ప్రతిభను నిరూపిస్తోందని పేర్కొన్నారు. “భద్రాచలం వంటి ధార్మిక, చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతం నుండి ఇలాంటి ప్రతిభావంతురాలు వెలుగులోకి రావడం స్థానిక ప్రజలకు గర్వకారణం. ప్రీతి వంటి యువతిని చూసి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన అమ్మాయిలు కూడా ఆత్మవిశ్వాసంతో ముందుకు రావాలి” అని అన్నారు. ఆడపిల్లలు కూడా విద్య, ఉద్యోగాలు, కళారంగం, క్రీడలు, ఫ్యాషన్ రంగం వంటి అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం ఉందని, తల్లిదండ్రులు తమ కుమార్తెలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి విజయాలు గ్రామీణ యువతిలో స్ఫూర్తి నింపుతాయన్నారు. ప్రీతి యాదవ్ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై భారతదేశానికి, తెలంగాణకు, భద్రాచలానికి ఎంతో పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ ప్రతినిధులు డి. వెంకటేశ్వరరావు, జీవి. మధుసూదన్ రెడ్డి, వై.సత్యనారాయణ, జీ. చారి, పి. వెంకటేశ్వరరావు, ఆర్. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రీతి యాదవ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రముఖులు కూడా హాజరై ఆమెను అభినందించారు. తన విజయంపై స్పందించిన ప్రీతి యాదవ్, “మా తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహం, నాపై ఉంచిన నమ్మకం వల్లనే నేను ఈ స్థాయికి రావడం జరిగింది. భద్రాచలం ప్రజల ఆశీస్సులు, పెద్దల ఆత్మీయ ఆశీర్వాదాలు నాకు మరింత ప్రేరణనిస్తున్నాయి” అని తెలిపింది. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత స్థాయిల్లో మెరుగైన ప్రతిభ చూపి సమాజానికి సేవ చేయాలని సంకల్పం వ్యక్తం చేసింది.

## వేములవాడ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు ఆధ్వర్యంలో విస్తృత వాహనాల తనిఖీ...



**వేములవాడ జనవరి 06 (మన వార్త ప్రతినిధి)** డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, ఆర్సీపై ప్రత్యేక దృష్టినివేములవాడ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేస్తున్నామని ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులు, చౌరస్తాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.నిఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన వాహనదారులపై కేసులు నమోదు చేయగా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై జరిమానాలు విధించారు. అలాగే వాహనాలకు సంబంధించిన ఆర్సీ (రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్), లైసెన్స్ లేని వాహనదారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిమద్యం మత్తులో వాహనం నడపడం వల్ల ప్రమాదాలు పెరిగి, అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఎస్సై సముద్రాల రాజు హెచ్చరించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.నివేములవాడ పట్టణ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు స్వచ్ఛందంగా పాటించి, హెల్మెట్ ధరించడం, అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలియ చేశారు.

## రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు..

**జమ్మికుంట/హుజూరాబాద్ 06 జనవరి (మన వార్త ప్రతినిధి)** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా హుజూరాబాద్ లో రోడ్డు భద్రత పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని హుజూరాబాద్ వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు అన్నారు. రోడ్డు భద్రతపై వ్యాసరచన



పోటీలు విద్యార్థులలో అవగాహన పెంచడానికి, నియమాలపై చైతన్యం తీసుకురావడానికి నిర్వహించబడతాయని, ఇందులో ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం,హెల్మెట్/సీట్‌బెల్ట్ ధరించడం,మద్యం సేవించి నడపడం వంటి అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు.ట్రాఫిక్ నియమాలు, భద్రతా పరికరాలు,మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం,వంటి అంశాలను చిత్ర లేఖనం ద్వారా వ్యక్తపరిచారు.ఈ పోటీలలో విద్యార్థులు తమ సృజనాత్మకతను ఉపయోగించి రోడ్డు భద్రతపై వ్యాసాలు, పోస్టర్లు, నినాదాలు రాసి,హెల్మెట్లు ధరించని వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హెల్మెట్ వినియోగంపై వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలో పాల్గొన్న వివిధ శాఖాధికారులకు,రోడ్డు భద్రతపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.ని ఈ కార్యక్రమం లో హుజరాబాద్ తస్మా అధ్యక్షులు వెంకటేశ్వర్, జిల్లా తస్మా నాయకులు కోరం సంజీవరెడ్డి, హుజురాబాద్ పాఠశాల నిర్వాహకులు సతీష్, రాజకుమార్,రవీందర్ రెడ్డి,రవీందర్ కిరణ్, కోటి రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అంకుసాపూర్, ఇంద్రనగర్‌లో సొంత ఖర్చుతో కొత్త మోటారు ఏర్పాటు చేసిన మూడో వార్డ్ మెంబర్ సుకన్య మధుసూదన్ రెడ్డి



**తంగళ్ళపల్లి మండలం జనవరి 06 ( మనం వార్త ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంకుసాపూర్ గ్రామం మూడో వార్డ్ ఇంద్రనగర్‌లో మూడో వార్డ్ మెంబర్ శీడ్ల సుకన్య మధుసూదన్ రెడ్డి దంపతులు తమ సొంత ఖర్చుతో కొత్త మోటారును ఏర్పాటు చేశారు. ఈ మోటారును వారి మామ స్వర్గీయ రోడ్ల బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా బోరు వద్ద ఆయన పేరుతో నామకరణం చేశారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ జగ్గని రాజేశం,సవనపల్లి బాలయ్య, క్యారం పరుశురాముడు, ముత్తయ్య, రేగుల శ్రీనివాస్, తుమ్మల కనకయ్య, బొనుగని జమున హాజరై శాలువాతో సత్కరించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

**జమ్మికుంట/హుజూరాబాద్,జనవరి 06( మన వార్త ప్రతినిధి):** పట్టణాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ,వాటి అభివృద్ధికి నిధులు



కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని,హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్,జమ్మికుంట పట్టణ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు,నాయకులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్,జమ్మికుంట పట్టణాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మేజర్,నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఎదిగిందని,వార్డుల్లో నెలకొన్న సమస్యలపై గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని వాటి సమస్యల పరిష్కారానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి కొంత నిధులు వెచ్చించామని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మున్సిపాలిటీలకు 15 కోట్లు కేటాయించగా దాంట్లో హుజురాబాద్,జమ్మికుంట ఉండడం రెండు మున్సిపాలిటీలకు కలిపి 30 కోట్లు ఇవ్వడం హర్షణీయమని,ఆ నిధుల్లో భాగంగా పట్టణంలో ఉన్న అనేక సమస్యలకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని తెలిపారు.దాంతో పాటు జమ్మికుంట,హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులకు చెరొక 15 లక్షలు మొత్తం 30 లక్షల నిధుల కేటాయింపు లాంటి పనులు శరవేగంగా పూర్తి చేశామని తెలిపారు.పట్టణాల్లో పేరుకుపోయిన సమస్యలకు ప్రధాన కారణం బీఆర్ఎస్,బీజేపీ పార్టీలేనని ఆర్భాటం తప్ప అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలని,మొన్నటి అసెంబ్లీ సాక్షిగా కనీసం సభ మర్యాదలు పాటించని కౌశిక్ రెడ్డి ఇక్కడ వారి అభ్యర్థులు మున్సిపాలిటీల్లో ఏం పాటిస్తారని ప్రశ్నించారు.రెండు ఎంపీలు,ఎమ్మెల్యే కలిసికట్టుగా చీకటి ఒప్పందంలో పనిచేసినా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొనసాగించిన విజయదుందుభినే మున్సిపాలిటీలో కొనసాగుతుందని,వార్డుల అభివృద్ధితో పాటు రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులను,కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్,జమ్మికుంట పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోం గార్డ్ దేవయ్య కుటుంబానికి అండగా ఉంటాం జిల్లా ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల జనవరి 06 (మన వార్త)** దేవయ్య కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని,26 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన దేవయ్య మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ తెలియజేశారు.సోమవారం రోజున విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలోని క్రషర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన దేవయ్య అంతః క్రియలలో పాల్గొని దేవయ్య పార్తివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది.స్వర్గస్తులైన దేవయ్య కు భార్య,నాలుగురు పిల్లలు ఉన్నారు.పోలీసు వ్యవస్థకు హోం గార్డ్ దేవయ్య మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.నిఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు నాగేశ్వరరావు, రవి, మొగిలి, ఆర్.ఐ కు మధుకర్,యాదగిరి, రమేష్, ఎస్.ఐ ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నిలకడగా పత్తి ధరలు..



**జమ్మికుంట, జనవరి 06 ( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి మంగళవారంని రూ 7,500 పలికింది. 22 వాహనాలలో 92 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.నిమోడల్ ధర రూ 7,400, కనిష్ట ధర రూ. 7100 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేసినట్లు కార్యదర్శి రాజా తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ..




**జమ్మికుంట, జనవరి 06( మన వార్త ప్రతినిధి):** ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం పరామర్శించారు.జమ్మికుంట పట్టణంలోని పలు వార్డులలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మాజి చైర్మన్ రాజేశ్వర రావు,సొసైటీ మాజి చైర్మన్ పొనగంటి సంపత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గవర్నర్ కు 25 లక్షల డిడి అందనేత..



**హైదరాబాద్,జనవరి 06( మన వార్త ప్రతినిధి):** భారత సైనికుల నిధికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ -2025 ఆధ్వర్యములో నేషనల్ డిఫెన్స్ ఫండ్ (భారత సైనికుల నిధి) కి 25 లక్షల రూపాయలు డిడి ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అందించారు.సంతోషం వ్యక్తం చేస్తూ వాసవి క్లబ్స్ వారిని గవర్నర్ అభినందించారు.

## 90 రోజుల నుంచి 65 ఏళ్ల వరకు పాలసీ దరఖాస్తు అవకాశం




**న్యూఢిల్లీ 06 జనవరి 2026 :** దేశంలోని అతిపెద్ద జీవిత బీమా సంస్థ తాజాగా కొత్త యూనిట్ ఆధారిత బీమా పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా బీమా రక్షణతో పాటు పెట్టుబడి అవకాశాలు కూడా లభిస్తాయని సంస్థ అధికారులు వెల్లడించారు. దీర్ఘకాలంలో ఆర్థిక భద్రతతో పాటు మెరుగైన లాభాలు అందించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు.నిఈ పథకంలో 90 రోజుల వయస్సు ఉన్న శిశువుల నుంచి 65 ఏళ్ల వయస్సు వరకు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. పాలసీ వ్యవధిని 10 ఏళ్ల నుంచి 25 ఏళ్ల వరకు ఎంపిక చేసుకునే సదుపాయం ఉంది. పాలసీ కాలంలో పాలసీదారుడు మరణిస్తే బీమా ప్రయోజనం అందించడంతో పాటు, కాలపరిమితి పూర్తయ్యాక మెచ్యూరిటీ మొత్తాన్ని కూడా చెల్లిస్తారు.నిఈ పథకంలో నాలుగు రకాల పెట్టుబడి నిధుల ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. మార్కెట్ పరిస్థితులను బట్టి ఒక నిధి నుంచి మరో నిధికి మారుకునే సౌకర్యాన్ని కూడా కల్పించారు. అదనంగా ప్రమాద బీమా వంటి అదనపు రక్షణలను కూడా జోడించుకునే అవకాశం ఉంది.నిఆదాయపు పన్ను చట్టం ప్రకారం పన్ను మినహాయింపు ప్రయోజనాలు ఈ పథకానికి వర్తిస్తాయని సంస్థ స్పష్టం చేసింది. పాలసీ ప్రారంభమైన ఐదేళ్ల తర్వాత అత్యవసర అవసరాల కోసం పాక్షికంగా డబ్బును ఉపసంహరించుకునే వెసులుబాటు కూడా ఉంది. పెట్టుబడితో పాటు భవిష్యత్ భద్రత కోరుకునే వారికి ఈ కొత్త బీమా పథకం ఉపయోగకరంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


## త్వరలో కేంద్రం మరో శుభవార్త..?

- వారికి కూడా పీఎఫ్ అకౌంట్..!
- 4 నెలలే టైమ్..




**న్యూఢిల్లీ 06 జనవరి 2026 :** ఉద్యోగులకు మరింత ఆర్థిక భద్రత కల్పించే దిశగా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పీఎఫ్ గరిష్ట వేతన పరిమితి రూ.15 వేలుగా కొనసాగుతుండటంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పరిమితిని పెంచే విషయంపై నాలుగు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన గడువు విధించింది. చిన్న ఉద్యోగులు పీఎఫ్ ప్రయోజనాలు పొందకుండా ఉండటం దారుణమని వ్యాఖ్యానించింది.నిప్రస్తుతం బేసిక్ వేతనం రూ.15 వేలలోపు ఉన్న ఉద్యోగులు తప్పనిసరిగా పీఎఫ్‌కు చందా చెల్లించాల్సి ఉంటుంది. అంతకంటే ఎక్కువ వేతనం పొందే వారికి పీఎఫ్ కాంట్రిబ్యూషన్ ఐచ్ఛికంగా ఉంది. ఈ నిబంధన వల్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పీఎఫ్ ప్రయోజనాలకు దూరమవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గత 11 ఏళ్లుగా గరిష్ట వేతన పరిమితిని సవరించకపోవడంపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది.నిపీఎఫ్ గరిష్ట వేతన పరిమితి పెంచాలని కోరుతూ సామాజిక కార్యకర్త నవీన్ ప్రకాశ్ నౌటియాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రూ.15 వేల పరిమితి కారణంగా చిరుద్యోగులు పీఎఫ్ పథకానికి దూరమవుతున్నారని, దీంతో వారికి ఆర్థిక భద్రత లేకుండా పోతోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం కేంద్రం నిర్ణయం తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది.నిఈ నేపథ్యంలో గరిష్ట వేతన పరిమితిని రూ.30 వేల వరకు పెంచే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. గతంలో పీఎఫ్ గరిష్ట వేతన పరిమితి రూ.6 వేలుగా ఉండగా 2014లో దానిని రూ.15 వేలకు పెంచారు. ద్రవ్యోల్బణం, జీవన వ్యయాలు పెరిగిన నేపథ్యంలో ఈ పరిమితిని మరింత పెంచాలని ఉద్యోగ సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇప్పుడు కేంద్రం ఉద్యోగులకు అనుకూలంగా కీలక నిర్ణయం తీసుకునే అవకాశముందని భావిస్తున్నారు.

# చదువు ఖరీదైంది.. భవిష్యత్ బానిసయ్యింది..!




- విద్యా వ్యయం ఆకాశమే హద్దా?
- అప్పుల్లో మొదలయ్యే యువత జీవితం
- ప్రభుత్వ విద్య ఎందుకు బలహీనమైంది?

**డెస్క్, జనవరి 6 :** ఒకప్పుడు చదువు అంటే జీవితానికి వెలుగునిచ్చే మార్గంగా భావించేవారు. నేటి పరిస్థితుల్లో అదే చదువు సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారింది. స్కూల్ నుంచి డిగ్రీ వరకూ ఫీజులు ఏటేటా పెరుగుతూనే ఉన్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను సేవగా కాకుండా లాభాల వ్యాపారంగా మార్చేశాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పిల్లలను చదివించాలంటే తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.- అప్పుల్లో మొదలయ్యే యువత జీవితం..డిగ్రీ పూర్తయ్యేలోపే యువత భుజాలపై అప్పుల భారం పడుతోంది. విద్యా రుణాలు భవిష్యత్తుకు బాట వేయాల్సిన యువతను ముందే ఆర్థిక బానిసలుగా మారుస్తున్నాయన్న వాదన బలపడుతోంది. చదువు పూర్తయినా ఉద్యోగం దొరకని పరిస్థితిలో ఆ అప్పులే శాపంగా మారుతున్నాయి. ఉద్యోగం దొరికినా జీతంలో పెద్ద భాగం లోన్ వాయిదాలకే వెచ్చించాల్సిన దుస్థితి నెలకొంటోంది.నిని- ప్రభుత్వ విద్య ఎందుకు బలహీనమైంది?ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోవడం మరో కీలక అంశంగా మారింది. మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల కొరువు, బోధన నాణ్యతపై సందేహాలతో తల్లిదండ్రులు ప్రైవేట్ విద్య వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఉచిత విద్య అన్న భావన పత్రాలకే పరిమితమవుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యపై ప్రభుత్వ వ్యయం సరిపడా లేకపోవడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు.- చదువు లక్ష్యమా? లాభమా?నినివిద్య లక్ష్యం జ్ఞానం, ఉపాధి, సామాజిక ఎదుగుదల కావాలి. కానీ నేటి వ్యవస్థలో లాభాలే కేంద్రంగా మారాయన్న భావన బలంగా ఉంది. చదువు ఖరీదైతే భవిష్యత్తు సంపన్నులకే పరిమితమవుతుందా? సామాన్య కుటుంబాల పిల్లలకు అవకాశాలు తగ్గిపోతాయా? అనే ప్రశ్నలు సమాజాన్ని వేధిస్తున్నాయి. విద్యను నిజంగా ప్రజల హక్కుగా మార్చాలంటే ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలు, పెట్టుబడులతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ వినిపిస్తోంది.

# ప్రజల నమ్మకం కోల్పోతున్న పాలన

- మాటల హామీలుడ చేతల్లో ఖాళీ
- దూరమవుతున్న పాలకులు.. పెరుగుతున్న ప్రశ్నలు
- నమ్మకం లేకుండా నిలిచే పాలన ఎంతకాలం?



**డెస్క్, జనవరి 5 :** ప్రజాస్వామ్యంలో పాలనకు నిజమైన బలం అధికార యంత్రాంగం కాదు, ప్రజల నమ్మకం. కానీ నేటి పరిస్థితుల్లో ఆ నమ్మకం క్రమంగా కరిగిపోతున్నదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకాకపోవడం, ప్రజా సమస్యలపై స్పష్టమైన స్పందన లేకపోవడం వల్ల పాలనపై అసంతృప్తి పెరుగుతోంది.నిఅధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలతో అనుసంధానం తగ్గిపోవడం, సమస్యలు చెప్పుకునే వేదికలు బలహీనపడటం ప్రజలను నిరాశకు గురిచేస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు అందుబాటులో లేకపోవడం, శాసనసభలు ప్రజల ప్రశ్నలకు వేదికగా మారకపోవడం వల్ల "పాలన ఎవరి కోసం?" అనే ప్రశ్న సామాన్యుల మనసుల్లో బలంగా నిలుస్తోంది.నిఆసుపత్రులు, పాఠశాలలు, ఉపాధి, తాగునీరు వంటి మౌలిక అవసరాల్లో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తే, పాలనపై నమ్మకం దెబ్బతినడం సహజం. ఫైళ్లలో తీసుకునే నిర్ణయాలు ఫీల్డ్‌లో ఫలితాలు ఇవ్వకపోతే, అభివృద్ధి మాటలు కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నాయనే భావన ప్రజల్లో పెరుగుతోంది.నిప్రజల ప్రశ్నలను విమర్శలుగా కాకుండా సూచనలుగా స్వీకరించినప్పుడే పాలనకు నిజమైన బలం వస్తుంది. పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలతో నేరుగా సంభాషణ ఇవే కోల్పోతున్న నమ్మకాన్ని తిరిగి తీసుకువచ్చే మార్గాలు. లేకపోతే, ప్రజల మద్దతు లేకుండా పాలన ఎంతకాలం నిలుస్తుందన్న ప్రశ్నకు సమాధానం పాలకులే చెప్పాల్సి ఉంటుంది.

## విజయవాడ బెంగళూరు జాతీయ రహదారి 544జీపై

# గిన్నిస్ రికార్డు లక్ష్యం...



- 24 గంటల్లో 5 కిలోమీటర్ల బిటుమినస్ రోడ్డు నిర్మాణ ప్రయత్నం...
- ఒక్కరోజులో 7,500 మెట్రిక్ టన్నుల మిశ్రమ వినియోగ లక్ష్యం...
- శ్రీ సత్యసాయి జిల్లాలో సదర్లపల్లి మొలకలవేముల మధ్య పనులుని...

**శ్రీ సత్యసాయి జిల్లా, జనవరి 6 :** ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న విజయవాడ బెంగళూరు జాతీయ రహదారి 544జీపై గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించే దిశగా కీలక ప్రయత్నం ప్రారంభమైంది. ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవేగా రూపుదిద్దుకుంటున్న ఈ రహదారిపై, జనవరి 5న ఉదయం 8 గంటల నుంచి 24 గంటల్లో 5 కిలోమీటర్ల మేర బిటుమినస్ కాంక్రీట్ రోడ్డు వేసే లక్ష్యంతో పనులు చేపట్టారు.ఈ రికార్డు ప్రయత్నంలో భాగంగా ఒక్కరోజులో సుమారు 7,500 మెట్రిక్ టన్నుల ఆస్ఫాల్ట్, కాంక్రీట్ మిశ్రమాన్ని వినియోగించనున్నారు. అంతేకాకుండా జనవరి 11 నాటికి మొత్తం 36,634 మెట్రిక్ టన్నులకు పైగా నిర్మాణ సామగ్రిని ఉపయోగించి, గతంలో ఉన్న ప్రపంచ రికార్డును అధిగమించాలనే లక్ష్యాన్ని నిర్ధారించారు.శ్రీ సత్యసాయి జిల్లాలోని సదర్లపల్లి నుంచి మొలకలవేముల వరకు నిరంతరంగా సాగే రహదారి భాగంలో ఈ పనులు జరుగుతున్నాయి. ఈ కీలక ప్రాజెక్టును ప్యాకేజీ2, ప్యాకేజీ3ల కింద రాజ్ పాత్ ఇన్‌ఫ్రా కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అమలు చేస్తోంది.ఈ రికార్డు సాధన ద్వారా దేశంలో రహదారి నిర్మాణ రంగంలో సాంకేతిక నైపుణ్యం, వేగవంతమైన పనితీరు ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందుతుందని అధికారులు భావిస్తున్నారు. విజయవాడ బెంగళూరు జాతీయ రహదారి పూర్తయితే ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మధ్య రవాణా మరింత సులభమవడంతో పాటు ఆర్థిక అభివృద్ధికి కూడా ఊతమిస్తుందని పేర్కొన్నారు.

# యూట్యూబ్‌లో సిల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది?




- **పది వేల వ్యూస్‌కు ఎంత డబ్బు వస్తుంది?**

**హైదరాబాద్ 6:** నేటి కాలంలో యూట్యూబ్ కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా అనేక మందికి ఆదాయం, గుర్తింపు తీసుకొచ్చే వేదికగా మారింది. యూట్యూబ్‌లో వీడియోలు అప్‌లోడ్ చేస్తూ స్థిరంగా కంటెంట్ అందించే వారికి ప్రత్యేక గౌరవంగా సిల్వర్ బటన్‌ను అందజేస్తారు. ఒక ఛానల్ లక్ష మంది సబ్‌స్క్రైబర్లను చేరుకున్నప్పుడు, యూట్యూబ్ నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లయితే సిల్వర్ బటన్‌కు అర్హత లభిస్తుంది. చాలా మంది వ్యూస్ ఆధారంగా ఈ అవార్డు వస్తుందని భావిస్తారు కానీ అసలు ప్రమాణం సబ్‌స్క్రైబర్ల సంఖ్యే.లక్ష మంది సబ్‌స్క్రైబర్లు పూర్తి అయిన వెంటనే యూట్యూబ్ నుంచి ఛానల్ యజమానికి సమాచారం అందుతుంది. అనంతరం యూట్యూబ్ స్టూడియోలో అవార్డును క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఛానల్‌ను పరిశీలించిన తర్వాత కొద్ది రోజులలో సిల్వర్ బటన్‌ను పంపిస్తారు. ఇది ఒక సృష్టికర్త చేసిన కృషికి గుర్తింపుగా భావిస్తారు.నిఇక ఆదాయం విషయానికి వస్తే పది వేల వ్యూస్‌కు ఒకే రకమైన మొత్తం ఉండదు. వీడియో అంశం, ప్రేక్షకుల దేశం, ప్రకటనల సంఖ్య వంటి అంశాలపై ఆదాయం ఆధారపడి ఉంటుంది. సాధారణంగా భారతదేశంలో పది వేల వ్యూస్‌కు సుమారు 150 నుంచి 400 రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఇది స్థిరమైన మొత్తం కాదు, కొన్ని సందర్భాల్లో ఎక్కువగానూ తక్కువగానూ ఉండొచ్చు.నియూట్యూబ్‌లో ప్రకటనల ద్వారా డబ్బు రావాలంటే ముందుగా ఛానల్‌కు అర్హత సాధించాలి. ఇందుకోసం వెయ్యి మంది సబ్‌స్క్రైబర్లు ఉండాలి, అలాగే గత 12 నెలల్లో 4000 గంటల వీక్షణ సమయం లేదా 90 రోజుల్లో కోటి షార్ట్స్ వ్యూస్ సాధించాలి. ఈ అర్హతలు పూర్తి అయిన తర్వాతే ఆదాయం ప్రారంభమవుతుంది.నిత్వరగా సిల్వర్ బటన్ సాధించి మంచి ఆదాయం పొందాలంటే నిరంతరం నాణ్యమైన కంటెంట్ అందించడం చాలా అవసరం. ఒక నిర్దిష్ట అంశాన్ని ఎంచుకుని ప్రేక్షకులతో అనుసంధానం పెంచుకుంటూ వీడియోల నాణ్యతపై దృష్టి పెట్టాలి. క్రమంగా సబ్‌స్క్రైబర్లు, వ్యూస్ పెరుగుతుండటంతో ఆదాయం, గుర్తింపు రెండూ స్వయంగా వస్తాయి.

# ఒక్కసారి ఛార్జ్ చేస్తే హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లిపోవచ్చు..!



**హైదరాబాద్ 06 జనవరి 2026 :** ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్‌లో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో దేశీయ స్టార్టప్ సంస్థ సింపుల్ ఎనర్జీ భారత మార్కెట్‌కు రెండు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లను పరిచయం చేసింది. సింపుల్ వన్ జెన్ 2, సింపుల్ అల్ట్రా పేర్లతో విడుదలైన ఈ స్కూటర్లు ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే గరిష్ఠంగా 400 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలవని కంపెనీ వెల్లడించింది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు ప్రయాణించేంత రేంజ్ ఉండటం విశేషంగా మారింది.నిమునుపటి మోడళ్లతో పోలిస్తే ఈ రెండో తరం స్కూటర్లలో కీలకమైన మార్పులు చేసినట్లు సింపుల్ ఎనర్జీ తెలిపింది. సింపుల్ వన్ జెన్ 2 స్కూటర్‌ను 1.40 లక్షల రూపాయల ధరకు విడుదల చేయగా, టాప్ వేరియంట్ ధర 1.78 లక్షల రూపాయలుగా నిర్ణయించారు. ఈ స్కూటర్ సోనిక్ రెడ్, ఏరో ఎక్స్, ఆస్ఫాల్ట్ ఎక్స్ అనే మూడు కొత్త రంగుల్లో అందుబాటులోకి వచ్చింది. అంతేకాదు బ్యాటరీ, మోటార్‌పై జీవితకాల వారంటీని అందిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది.దేశంలోనే తొలిసారిగా 400 కిలోమీటర్ల పరిధి కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్‌గా ఇది నిలిచింది. కేవలం 2.77 సెకన్లలో గంటకు 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకునే సామర్థ్యం ఈ స్కూటర్ ప్రత్యేకత. సింపుల్ వన్ జెన్ 2లో మూడు రకాల బ్యాటరీ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 3.7 కిలోవాట్ గంటలు, 4.5 కిలోవాట్ గంటలు, 5 కిలోవాట్ గంటల సామర్థ్యం గల బ్యాటరీలు ఉన్నాయి. టాప్ వేరియంట్‌లో ఉన్న 5 కిలోవాట్ గంటల బ్యాటరీ మునుపటి మోడల్‌తో పోలిస్తే 4 కిలోల వరకు తేలికగా ఉండటం మరో విశేషం.నిఈ స్కూటర్ కొత్తగా అభివృద్ధి చేసిన సింపుల్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై పనిచేస్తుంది. భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ డ్రాప్ సేఫ్ ఫీచర్‌ను అందించారు. స్కూటర్ పడిపోయినప్పుడు ముందుకు కదలకుండా ఈ ఫీచర్ పనిచేస్తుంది. వాలులపై స్కూటర్ నిలబెట్టేందుకు సూపర్ హోల్డ్ సదుపాయం ఉంది. పార్కింగ్ మోడ్, రియల్ టైమ్ వాహన స్థితి వంటి సౌకర్యాలు కూడా ఇందులో ఉన్నాయి. ఏడున్నర అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో ఆటో బ్రైట్‌నెస్, బ్లూటూత్ కనెక్టివిటీ వంటి ఫీచర్లు అందించారు.డిజైన్ పరంగా కూడా సింపుల్ వన్ జెన్ 2 ప్రత్యేకంగా రూపొందించారు. కొత్త గ్రాఫిక్స్, పదునైన లుక్స్‌తో పాటు తిరిగి డిజైన్ చేసిన రియర్ వ్యూ మిర్రర్లు ఇందులో ఉన్నాయి. కొత్త ఛాసిస్‌పై ఈ స్కూటర్‌ను నిర్మించగా, ఇది మునుపటి కంటే 22 శాతం ఎక్కువ బలం, స్థిరత్వాన్ని అందిస్తుందని కంపెనీ పేర్కొంది. దీని వల్ల రైడింగ్ సమయంలో మరింత భద్రత, నమ్మకం లభిస్తుందని వివరించింది.దీర్ఘ ప్రయాణాలు, తక్కువ ఖర్చు, పర్యావరణహిత ప్రయోజనాలతో ఈ స్కూటర్లు వినియోగదారులకు కొత్త అనుభూతిని అందించనున్నాయని ఆటోమొబైల్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే అంతదూరం ప్రయాణించగల సామర్థ్యం ఉండటంతో ఎలక్ట్రిక్ వాహనాలపై ఉన్న సందేహాలకు ఈ స్కూటర్ సమాధానం చెబుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## రూ.300 కోట్ల డీల్‌ను తిరస్కరించిన విరాట్




**హైదరాబాద్ 05 :** భారత క్రికెట్‌లో తన ఆటతోనే కాదు, తన నిర్ణయాలతో కూడా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విరాట్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఎనిమిదేళ్లపాటు ఒక అంతర్జాతీయ క్రీడా దుస్తుల సంస్థకు బ్రాండ్ ప్రతినిధిగా కొనసాగిన ఆయన, ఆ ప్రయాణానికి ముగింపు పలికారు. ఈ సందర్భంగా దాదాపు రూ.300 కోట్ల విలువైన ఒప్పందాన్ని కూడా తిరస్కరించడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.నిదేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో విరాట్ ఒక భారతీయ క్రీడా దుస్తుల స్టార్టప్‌లో పెట్టుబడిదారుగా చేరినట్టు సమాచారం. ఈ సంస్థ విలువ ప్రస్తుతం సుమారు రూ.2058 కోట్లుగా అంచనా వేయబడుతోంది. దేశీయ తయారీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడం, దీర్ఘకాలిక లాభాలను సాధించడం, క్రీడా రంగంలో తనదైన ముద్ర వేయాలన్న ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని సమీప వర్గాలు చెబుతున్నాయి.నిఇప్పటికే విరాట్‌కు చెందిన పలు విజయవంతమైన బ్రాండ్‌లు మార్కెట్‌లో ఉన్నాయి. వాటితో పాటు తాజాగా కొత్త సంస్థలో భాగస్వామిగా మారడం ద్వారా తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించారు. ఒకప్పుడు ప్రకటనల కోసం ఆడే స్థాయి నుంచి, ఇప్పుడు బ్రాండ్‌లను నిర్మించే స్థాయికి ఎదిగిన వ్యక్తిగా ఆయనను అభిమానులు ప్రశంసిస్తున్నారు.నిడబ్బు కంటే దేశీయ వృద్ధి, దీర్ఘకాలిక విజయం ముఖ్యమని మరోసారి నిరూపించిన విరాట్ నిర్ణయం యువతకు ఆదర్శంగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారీ ఆఫర్‌ను వదులుకుని భారతీయ సంస్థలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆయన తన ఆలోచనా విధానాన్ని స్పష్టంగా చాటిచెప్పారని క్రీడా లోకం భావిస్తోంది.

## ముస్తాఫిజుర్ ఎఫెక్ట్.. బంగ్లాదేశ్‌లో ఐపీఎల్‌కు బ్యాన్




**హైదరాబాద్ 05 :** బంగ్లాదేశ్‌లో ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ జట్టు నుంచి తొలగించిన ఘటన తీవ్ర రాజకీయ, క్రీడా వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయానికి నిరసనగా బంగ్లాదేశ్ ప్రభుత్వం దేశంలో ఐపీఎల్‌పై నిషేధం విధించాలని తేల్చింది. దీనితో పాటు దేశవ్యాప్తంగా ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాలు, ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించకూడదని అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.నిబంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భారత్□బంగ్లాదేశ్ మధ్య ఇప్పటికే ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో ఐపీఎల్ జట్టులో బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్‌ను కొనసాగించడంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విమర్శలపై స్పందించిన భారత క్రికెట్ పాలక మండలి అతడిని జట్టు నుంచి తొలగించాలని ఆదేశించడంతో కోల్‌కతా జట్టు ముస్తాఫిజుర్‌ను విడుదల చేసింది.నిఈ పరిణామంపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం బంగ్లాదేశ్ ప్రజలను ఆగ్రహానికి గురిచేసిందని, తమ ఆటగాళ్ల భద్రతపై ఆందోళనలు ఉన్నాయని పేర్కొంది. ఇండియాలో జరగబోయే అంతర్జాతీయ టోర్నీల్లో తమ జట్టు పాల్గొనకపోవచ్చని, తమ జట్టు ఆడే మ్యాచ్‌ల వేదికలను భారత్ నుంచి మార్చాలని అంతర్జాతీయ క్రికెట్ మండలిని కోరనున్నట్లు ప్రకటించింది.నిఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ భారత్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా, వేదికలు మారితే అవి శ్రీలంకలో జరిగే అవకాశం ఉందని క్రీడా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ మొత్తం పరిణామాలతో దక్షిణాసియా క్రికెట్ రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి.

## రిషభ్ పంత్ రికార్డును బ్రేక్ చేసిన వైభవ్




**బెనోని 06 :** భారత యువ క్రికెట్‌లో కొత్త సంచలనం వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో అరుదైన ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో యూత్ వన్డే మ్యాచ్‌లో కేవలం 15 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసి, ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ పేరిట ఉన్న రికార్డును వైభవ్ అధిగమించాడు. గతంలో పంత్ 18 బంతుల్లో ఈ ఘనత సాధించగా, వైభవ్ మూడు బంతులు తక్కువలోనే ఆ రికార్డును బద్దలుకొట్టాడు.నిబెనోనిలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన 14 ఏళ్ల వైభవ్, ఆరంభం నుంచే దక్షిణాఫ్రికా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మొత్తం 24 బంతులు ఎదుర్కొని 10 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 68 పరుగులు సాధించాడు. అతని స్కోరులో 64 పరుగులు బౌండరీల ద్వారానే రావడం విశేషం. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌లో భారత్‌కు 27 ఓవర్లలో 174 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. లక్ష్య ఛేదనలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్ తన దూకుడైన బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చాడు.నివైభవ్ ఔటైన తర్వాత వేదాంత్ త్రివేది 31 పరుగులతో నాటౌట్‌గా, అభిగ్యాన్ కుందు 48 పరుగులతో నాటౌట్‌గా నిలబడి జట్టును విజయతీరాలకు చేర్చారు. అతి చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో రికార్డులు నెలకొల్పుతున్న వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో భారత క్రికెట్‌కు పెద్ద ఆస్తిగా మారతాడన్న అంచనాలు ఇప్పుడు మరింత బలపడుతున్నాయి.

## ఈసారి పక్కా కప్ మాదే: శ్రీచరణి



**హైదరాబాద్ 06 :** మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ప్రారంభానికి రోజులు దగ్గరపడుతున్న వేళ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో నమ్మకం, ఆత్మవిశ్వాసం కొత్త స్థాయికి చేరింది. వరుసగా మూడు సీజన్లలో ఫైనల్ చేరి టైటిల్ అందుకోలేకపోయిన ఈ జట్టు ఈసారి కచ్చితంగా కప్ తమదేనని ధీమాగా ముందుకు సాగుతోంది. ఈ సీజన్‌లో జట్టులో జరిగిన కీలక మార్పులు, కొత్త నాయకత్వం అందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి.నిఇప్పటివరకు జట్టును నడిపించిన లానింగ్ జట్టు మారడంతో, ఈసారి ఢిల్లీ క్యాపిటల్స్ బాధ్యతలు స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్‌కు అప్పగించారు. యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞుల్ని సమన్వయపరచడంలో జెమీమాకు ఉన్న సామర్థ్యం జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ మార్పుపై భారత జట్టు స్టార్ బౌలర్ శ్రీచరణి పూర్తి విశ్వాసం వ్యక్తం చేసింది.నిజెమీమాతో తన అనుబంధం గురించి మాట్లాడిన శ్రీచరణి, గతేడాది నుంచి తమ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందని తెలిపింది. తాను ఎలా ఆడుతుందో, ఒత్తిడిలో ఎలా స్పందిస్తుందో జెమీమాకు బాగా తెలుసని చెప్పింది. అందుకే కమ్యూనికేషన్ విషయంలో ఎలాంటి సమస్యలు ఉండవని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఆటగాళ్ల మనస్తత్వాన్ని అర్థం చేసుకుని, వారిలోని ఉత్తమ ప్రతిభను బయటకు తీసుకురావడంలో జెమీమా ప్రత్యేకమని కొనియాడింది. ఆమె మాట్లాడే తీరు, ఉత్సాహపరిచే విధానం జట్టుకు పెద్ద బలమని పేర్కొంది. ఈసారి తప్పకుండా కప్ గెలుస్తామని ధీమాగా చెప్పింది.నితన ప్రదర్శనపై మాట్లాడుతూ శ్రీచరణి ఒత్తిడిని అసలు పట్టించుకోనని స్పష్టం చేసింది. ఫలితం గురించి ఆలోచించకుండా, తనకు తెలిసిన నైపుణ్యాలపై మాత్రమే దృష్టి పెడతానని తెలిపింది. జట్టు అవసరానికి అనుగుణంగా తన వంతు బాధ్యతను నెరవేర్చడమే లక్ష్యమని చెప్పింది. సహచర స్పిన్నర్ వైష్ణవి శర్మతో పోటీ భావన లేదని, ఒక రోజు ఆమె రాణిస్తే మరో రోజు తాను రాణిస్తానని పేర్కొంది. ఎవరు మెరుగ్గా ఆడతారన్నది కాదు, జట్టు గెలవడమే ముఖ్యమని స్పష్టంగా చెప్పింది.నివన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత మహిళల క్రికెట్‌పై దేశవ్యాప్తంగా ఆసక్తి పెరిగిన నేపథ్యంలో, ఈ సీజన్ మహిళల ప్రీమియర్ లీగ్ మరింత ఉత్కంఠభరితంగా ఉండనుంది. అలాంటి సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నుంచి వస్తున్న ఈ ఆత్మవిశ్వాస వ్యాఖ్యలు అభిమానుల్లోనూ ఆశలు పెంచుతున్నాయి. ఈసారి ఆ మూడు ఫైనల్ ఓటముల బాధను తుడిచిపెట్టి, ఢిల్లీ క్యాపిటల్స్ కప్ ఎత్తుతుందా అనే ఆసక్తి ఇప్పుడు అందరిలో నెలకొంది.

## సైలెంట్ హిట్‌గా మారిన శంబాల




**– ఆది సాయికుమార్‌కు ఊపిరి పోసిన హారర్ అడ్వెంచర్..**

**హైదరాబాద్ 06 :** ి సెంబర్ 25న విడుదలైన పలు సినిమాల మధ్య పెద్దగా హడావిడి లేకుండా వచ్చిన శంబాల అనూహ్యంగా మంచి ఫలితాన్ని అందుకుంది. భారీ బ్లాక్‌బస్టర్ స్థాయి టాక్ లేకపోయినా ఒక్కసారి థియేటర్‌లో చూడవచ్చనే పాజిటివ్ నోటితో సినిమా నిలకడగా ప్రేక్షకులను ఆకర్షించింది. ముఖ్యంగా గత కొన్నేళ్లుగా సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న ఆది సాయికుమార్‌కు ఈ చిత్రం కీలక మలుపుగా నిలిచింది. విడుదలకు ముందు టీజర్ ట్రైలర్‌లతో ఆసక్తి పెరిగిన ఈ హారర్ అడ్వెంచర్ కంటెంట్ థియేటర్లలో ఆదరణ పొందింది. తొలి రోజు నుంచే మంచి మాట రావడంతో వసూళ్ల పరంగా కూడా అంచనాలను మించింది.నిమేకర్స్ వెల్లడించిన వివరాల ప్రకారం శంబాల ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. షేర్ పరంగా దాదాపు రూ.11 కోట్ల వరకు వచ్చింది. మొత్తం బిజినెస్ సుమారు రూ.5 కోట్లుగా ఉండటంతో సినిమా ఇప్పటికే లాభాల బాటలో సాగుతోంది. ప్రస్తుత రన్ కొనసాగితే తుది గ్రాస్ రూ.25 కోట్లకు చేరే అవకాశముందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదనంగా హిందీ వెర్షన్ విడుదల యోచనతో ఆదాయం మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.నియుగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ అడ్వెంచర్ కథ శంబాల అనే పురాతన గ్రామం చుట్టూ తిరుగుతుంది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఆ గ్రామంలో 1980లలో ఒక ఉల్క పడిన తర్వాత వింత ఘటనలు మొదలవుతాయి. గ్రామస్తులు దానిని బండ భూతంగా భావిస్తారు. పాలకు బదులుగా రక్తం రావడం వరుస హత్యలు అనూహ్య మరణాలు గ్రామాన్ని భయాందోళనలకు గురిచేస్తాయి.నిఈ పరిస్థితులను పరిశీలించేందుకు ప్రభుత్వం పంపిన శాస్త్రవేత్త విక్రమ్ పాత్రలో ఆది సాయికుమార్ గ్రామంలో అడుగుపెడతాడు. అక్కడి దేవత కథ గ్రామ చరిత్ర వరుస ఘటనల వెనుక ఉన్న రహస్యాలు క్రమంగా బయటపడతాయి. సస్పెన్స్‌తో పాటు హారర్ అంశాలను సమతుల్యంగా మేళవించడం సినిమా ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కొత్తదనం ఉన్న కథనాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారనే విషయాన్ని శంబాల మరోసారి నిరూపించింది. ఆది సాయికుమార్‌కు ఇది కేవలం హిట్ మాత్రమే కాక కెరీర్‌లో మళ్లీ బలమైన స్థానం తీసుకొచ్చిన సినిమా గా మారింది. చిన్న సినిమాగా వచ్చి సైలెంట్‌గా విజయం సాధించిన శంబాల ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది.

## జన నాయకన్ విడుదల వేళ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించిన విజయ్



**చెన్నై 06 :** కోలీవుడ్ స్టార్ నటుడు దళపతి విజయ్ నటించిన జన నాయకన్ చిత్రం విడుదల సమయం దగ్గర పడుతున్న వేళ అనూహ్య మలుపు తిరిగింది. చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ జారీ కాకపోవడంతో విజయ్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కారణాలతోనే సినిమాకు అడ్డంకులు సృష్టిస్తున్నారని నిర్మాత సంస్థ ఆరోపిస్తోంది.నిజన నాయకన్ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కావాల్సి ఉండగా సెన్సార్ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. దీనిపై విజయ్ తరపున దాఖలైన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు ఈ రోజు మధ్యాహ్నం విచారించనుంది. విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది.నిఈ చిత్రానికి హెచ్ వినోద్ దర్శకత్వం వహించగా సంగీతం అనిరుధ్ అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మించింది. పూజా హెగ్డే కథానాయికగా నటించగా బాబీ డియోల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. హైకోర్టు విచారణ తర్వాతే సినిమా అనుకున్న తేదీన విడుదల అవుతుందా లేదా అన్నది తేలనుంది.

## జిగ్రీస్ ఓటీటీలోకి వచ్చేశారు.. ఇంతకీ ఏ ప్లాట్‌ఫాంలోనో తెలుసా..?




**హైదరాబాద్ 06** : యువతను ఆకట్టుకునే రోడ్ ట్రిప్, ఫ్రెండ్‌షిప్ కథతో తెరకెక్కిన చిత్రం జిగ్రీస్ ఇప్పుడు డిజిటల్ వేదికపైకి వచ్చేసింది. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న రామ్ నితిన్, కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి హరీశ్ రెడ్డి ఉప్పుల దర్శకుడిగా పరిచయమయ్యాడు. మౌంట్ మేరు పిక్చర్స్ పతాకంపై కృష్ణ వోడపల్లి ఈ చిత్రాన్ని నిర్మించగా వినయ్ కుమార్ చిటెం, కృష్ణ బురుగుల సహ నిర్మాతలుగా వ్యవహరించారు.ని2025 నవంబర్ 14న థియేటర్లలో విడుదలైన జిగ్రీస్‌కు మిక్స్‌డ్ స్పందన లభించింది. అయితే యూత్ ఫుల్ కామెడీ డ్రామా నేపథ్యం, స్నేహితుల మధ్య బంధం, సరదా ప్రయాణం వంటి అంశాలతో ఈ సినిమా ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జిగ్రీస్ జనవరి 6 నుంచి ప్రముఖ డిజిటల్ వేదిక సన్ నెక్స్ట్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఇంట్లోనే ఈ సినిమాను వీక్షించే అవకాశం పొందారు.నికథ విషయానికి వస్తే నలుగురు స్నేహితులు ఒక విదేశీ సినిమా చూసి ప్రేరణ పొంది, ఫోన్లు, డబ్బులు, గుర్తింపు కార్డులు లేకుండా గోవా వైపు ప్రయాణం మొదలుపెడతారు. ఆ ప్రయాణంలో వారికి ఎదురయ్యే అనుభవాలు, సరదా సంఘటనలు, అనుకోని సమస్యల చుట్టూ కథ సాగుతుంది. యువత ఆలోచనలు, స్నేహబంధం, స్వేచ్ఛ పట్ల ఆకాంక్షను ఈ చిత్రం సరదాగా చూపిస్తుంది.నిఈ చిత్రానికి ఈశ్వరదిత్యా సినిమాటోగ్రఫీ అందించగా కమ్రాన్ సయ్యద్ సంగీతం సమకూర్చారు. థియేటర్లలో పెద్దగా సందడి చేయలేకపోయిన జిగ్రీస్ డిజిటల్ వేదికపై ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాల్సి ఉంది. యూత్ కథలను ఇష్టపడే వారు ఈ సినిమాకు ఒకసారి అవకాశం ఇవ్వొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## సంక్రాంతి బాక్సాఫీస్ వార్..

### ఒకే రోజున నాలుగు మెగా ఈవెంట్లు




**– టాలీవుడ్‌లో హీట్ పెంచుతున్న జనవరి 7**

**హైదరాబాద్ 06 :** సంక్రాంతి సీజన్ వచ్చిందంటే టాలీవుడ్‌లో పోటీ మామూలుగా ఉండదు. ఈసారి ఆ పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. మార్కెట్ ఉన్న స్టార్ హీరోలతో పాటు పరభాషా హీరోల సినిమాలు కూడా బరిలో ఉండటంతో థియేటర్లు సందడితో నిండబోతున్నాయి. జనవరి 9 నుంచి 14 మధ్య ఐదు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతుండగా వాటి ప్రమోషన్లు కూడా అదే స్థాయిలో జోరుగా సాగుతున్నాయి. స్టార్ హీరోల చిత్రాలతో పాటు యువ హీరోల సినిమాలు కూడా పోటీ పడుతుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.నిఈ క్రమంలో జనవరి 7 టాలీవుడ్ క్యాలెండర్‌లో ప్రత్యేక రోజుగా మారింది. ఒకే రోజున నాలుగు భారీ ప్రమోషనల్ ఈవెంట్లు జరగనుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. రెండు ట్రైలర్ విడుదల కార్యక్రమాలు, ఒక గ్రాండ్ ప్రీ రిలీజ్ వేడుక, మరో ప్రత్యేక ప్రమోషనల్ ఈవెంట్ ఒకే రోజున ప్లాన్ కావడం ఆసక్తికరంగా మారింది. సంక్రాంతి బరిలో ఉన్న సినిమాలన్నీ జనాలను ఆకట్టుకునేందుకు ట్రైలర్లు, పాటలు, భారీ ఈవెంట్లతో దూసుకుపోతున్నాయి.నిమెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు చిత్రానికి జనవరి 7న హైదరాబాద్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. ఈ కార్యక్రమానికి మెగా విక్టరీ ప్రీ రిలీజ్ ఈవెంట్ అనే పేరు పెట్టారు. వేదిక వివరాలు ఇంకా వెల్లడించకపోయినా ఈ వేడుకపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే రోజు సాయంత్రం 4.05 గంటలకు రవితేజ నటించిన భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం జరగనుంది.నిఅదే రోజు సాయంత్రం 6.04 గంటలకు నవీన్ పోలిశెట్టి నటించిన అనగనగా ఒక రాజు సినిమా ట్రైలర్ విడుదల ఈవెంట్ ప్లాన్ చేశారు. అంతేకాదు ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ సినిమా నుంచి కూడా అదే రోజు మరో ప్రత్యేక ప్రమోషనల్ కార్యక్రమం ఉండొచ్చన్న ప్రచారం వినిపిస్తోంది. ఒకే రోజున, అది కూడా కేవలం కొన్ని గంటల వ్యవధిలో ఇన్ని పెద్ద ఈవెంట్లు జరగడం టాలీవుడ్‌లో ఎప్పుడూ లేనంత హీట్‌ను క్రియేట్ చేస్తోంది. సంక్రాంతి బాక్సాఫీస్ పోటీలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో, ప్రేక్షకుల హృదయాలను ఏ సినిమా గెలుచుకుంటుందో చూడాలి. జనవరి 7 తర్వాత టాలీవుడ్ సందడి మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com